## ఏకత్రాటిపై

5వ పేజీ కొరవ

ఖర్చు అయినే భరించారు. ఈ రోడ్డును 27తేదీ రాష్ట్రగృహ నిర్మాణ శాఖ సహాయ మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి ప్రారంభించారు. తామున్న ప్రాంతానికి ఏదో ఒకటి చెయాలన్న తపన ప్రతి ఒక్కరిలో కల్గితే, గ్రామాలు స్వర్గ సీమలవుతాయని ఈసందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మంత్రి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ కృష్ణారెడ్డిని ప్రశంసించారు. తన భార్య సుగుణమ్మను గాంధీనగర్ ప్రాంతీయులు 18ఏళ్లుగా పంచాయతీ సభ్యురాలుగా ఎన్నుకొంటున్నందున వారి రుణం తీర్చుకోవాలని తన శక్తికి మించిన ఈ కార్యక్రమం చేశాన్నారు. జిల్లా తెలుగుదేశం నాయకుడు బెజవాడ ఓబులేరెడ్డి, దశరథరామిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవాలలో జవహర్ భారతి

కావలికి మణిహారమైన దగ్గ జవహర్ భారతి కళాశాల స్వర్ణోత్సవాలు జరుపుకోనుంది. 1951 సం.లో కేవలం చిన్న రేకుల షెడ్డుతో ప్రారంభమైన కళాశాల నేడు వంద ఎకరాల విస్తీర్ణంలో వివిధ కాలేజీలతో నడుస్తున్నది. 2001 సం.లో స్వర్ణోత్సవం జరుపుకుంటోంది. ఈ సందర్భంగా జవహర్ భారతి వ్యవస్థాపకుడు, స్వర్ణోత్సవ కమిటీ ఛైర్మన్ దొడ్ల రామచంద్రారెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జవహర్ భారతి స్వర్ణోత్స వాలను ఘనంగా జరపడానికి బృహత్ ప్రణాళికను రూపొందించామని తెలియ జేశారు. ఇందుకోసంగానూ స్వర్ణోత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా దొడ్ల కోదండరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీనివాసులు, కార్యదర్శిగా ఎ.పాండురంగా రావులు వ్యవహరిస్తారని చెప్పారు. జవహర్ భారతి ఆధ్వర్యంలో నేడు రెండు ఉన్నత పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు వున్నాయని చెప్పారు. అలాగే రెండువేల మందికి వసతి కల్పిస్తున్న మూడు హాస్టళ్లతో సంపూర్ణ రీతిలో పయనిస్తోందని చెప్పారు. స్వర్ణోత్సవ సందర్భంగా నూతన భవన సముదాయం నిర్మించదలచినట్లు, మరో 400 మంది బీద విద్యార్థులకు వసతి కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలియజేశారు. బీద విద్యార్థులకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు, చదువుకుంటూ సంపాదించే విధంగా పథకాలు రూపొంది స్తున్నట్లు చెప్పారు. దీన్ని డాక్టర్ రామచంద్రా రెడ్డి మెమోరియల్ సేవా సాంస్కృతిక సంస్థ పర్యవేక్షిస్తుందని చెప్పారు. స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని జవహర్ భారతి పూర్వ విద్యార్థులు దేశ, విదేశాలలో ఎక్కడ వున్నా తమ చిరునామాలను కమిటీకి అందజే యమని కోరారు.



పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని పిల్లలకు పోలియో మందు చుక్కలు వేస్తున్న కలెక్టర్ శ్రీమతి శ్రీలక్ష్మి

## ఈ సూపరింటెండెంట్ సామాన్యుడు కాడు .

మర్రిపాడు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పలు అవినీతి పనులకు పాల్పడ్డ వ్యక్తిని సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పించడం చర్చనీయాంశమయ్యింది. సీనియర్ అసిస్టెంట్ మునిక్రిష్ణయ్య వుద్యోగుల జీతాలను నెలసరి ఇవ్వకుండా మూడు నెలల కొకసారి ఇస్తాడు. ఎవరైనా వుద్యోగి ధైర్యం చేసి అడిగితే వాళ్లను బూతులు తిడతాడు. ఉద్యోగులు జీతంలో కట్‌చేసి చెల్లించే ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్ మొత్తాలను ట్రెజరీలో కట్టకుండా దిగమింగిన ఘనుడీయన. కార్గిల్ సైనిక నిధి కోసం ఉద్యోగుల ఒకరోజు జీతం తీసుకొని మందుపార్టీ చేసుకున్న ఘనుడీయన. ఇటువంటి వ్యక్తిని సూపరింటెండెంట్‌ను చేయడంతో భూమి మీద నిలవడం లేదు. ఇక్కడ ఎమ్డీఓగా బాధ్యతలు చేపట్టిన ఇందిరమ్మ శిక్షణ నిమిత్తం తరలి వెళ్లడం మునిక్రిష్ణయ్య ఆడిందే ఆట పాడిందే పాటగా మండల పరిషత్ కార్యాలయంలో వుంది.




## కాంగ్రెస్

మొదటి పేజీ కొరవ

ఈ తేడా గ్రహించలేక కాదు వీరి విమర్శ; తాము ఓడిపోయామన్న అక్కసు.

నిజానికి 1978, 1989లలో కాంగ్రెస్‌ను విజయ పథంలో నడిపించిన స్వర్గీయ మర్రిచెన్నారెడ్డి కంటే అధికంగా కష్టపడ్డారు రాజశేఖరరెడ్డి. ఆయన విమర్శల తీరు సహేతుకం కాక పోవచ్చుకాని, పిసిసి అధ్యక్షుడిగా ఆయన కృషిని తప్పు పట్టడం అన్యాయం. ఆ పరిస్థితులలో ఆయన కంటె అధికంగా కాంగ్రెస్‌కు మేలు చెయగల్గిన నేత ఎవరూ లేరనడం నిజం. చంద్రబాబును వ్యక్తిగతంగా దూషించటం ఒక్కటే రాజశేఖరరెడ్డి చేసిన తప్పు. అసలు ఎన్నికల సమయంలో ప్రత్యేక తెలంగాణా పిసిసి అని ఉద్యమం లేవదీసి; ముఖ్యమంత్రిత్వం కోసం పత్రికలకెక్కి, పార్టీ పరువు తీసింది అసమ్మతీయులే!

ఇప్పుడు ఓడిపోయిన తర్వాత కూడా, ఒక బలీయ శక్తిగా ఉన్న తెలుగుదేశం పార్టీని ఎలా ఎదుర్కోవాలన్న విషయాన్ని ఆలోచించకుండా, తమలో తాము కొట్లాడు కుంటే లాభం ఏమిటో ఆలోచించుకోవాలి.


## ఖాళీస్థలం అమ్మబడును

నెల్లూరు, వేదాయపాలెంలో 45 అంకణాల ఎత్తైన ప్లాటు, చుట్టూ కాంపౌండు కల్గినది అమ్మబడును. వివరాలకు

కష్టారావు
ఫోన్ : 337569


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Ph: 327354. Offset Printing at Zamin Ryot Press, Nellore